నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 351 | సోమవారం, 18 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# భూముల ధరలు పెంచుతాం

- ఈ నెలాఖరులోగా నిర్ణయం ్న అటవీ భూములకు సరిహద్దులు నిర్ణయిస్తాం ్న రోవర్లతో సర్వే చేయిస్తాం
- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ్న కేంద్ర వాటా కోసం ఎదురుచూస్తున్నాం
- ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది : రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలోని భూముల ధరలను ఈనెలాఖరులోగా పెంచుతామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూముల ధరలను సవరించి అమల్లోకి తెస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో ఆర్నెల్లు తిరగకుండానే రెండు సార్లు భూముల ధరలను అశాస్త్రీయ పద్ధతిలో పెంచిందని గుర్తు చేశారు.జూన్ రెండున రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ప్రారంభిస్తామని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధుల కోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని అన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు రూ. 1.13 లక్ష?ల వాటా విడుదల చేయాల్సి ఉందని వివరించారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు తుది విడత బిల్ ఆపామని అన్నారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి



ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు తాను కూడా ప్రాతినిధ్యం చేశానని గుర్తు చేశారు. ఆ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తూ మరోవైపు ప్రస్తుతం పూర్తయిన ఒక్కో ఇంటికి రూ. 1.60 లక్షలు తాత్కాలికంగా ఆపామని వివరించారు. ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఆ నిధులను భరించి లబ్దిదారులకు అందజేస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ నెలాఖరుకల్లా 68-72 వేల ఇండ్ల శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ రెండున ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తారని చెప్పారు. గోడలు, బేస్‌మెంట్ లెవెల్, శ్లాబ్ వరకు ఉన్న గోడలు, శ్లాబ్ లేని ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వివరించారు.

(మిగతా 2లో..)

# మూడు నెలలు నిర్మాణ పనులు.. ఉప్పల్ రింగ్ రోడ్ మూసివేత

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాను నేటి నుంచి తాత్కాలికంగా మూసివేశారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. రామం తాపూర్, హబ్సీగూడ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్




వెనుక నుంచి బీరప్పగూడ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకునే మళ్లింపు చర్యలు చేపట్టారు. జీహెచ్ఎంసీ కార్యాలయం పక్కనున్న వరంగల్ బస్టాప్‌ను ఇప్పటికే నల్లచెరువు కట్ట వద్దకు మార్చిన సంగతి తెలిసిందే.నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గాన ఘట్‌కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోనున్నాయి.ఫీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందు ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ చేరుకుని, అక్కడ యూటర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఫీర్జాదీగూడ నుంచి నాగోలు వెళ్లాంటే ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. నాగోలు నుంచి వరంగల్ వైపు వాహనాలు కూడా భగాయత్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. హబ్సీగూడ నుంచి నాగోలు వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి బలమైన వేదిక

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి బలమైన వేదిక అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో స్త్రీనిధి వార్షిక కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2011లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీనిధి, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మరింత బలోపేతం అవుతోందన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలు, అధిక వడ్డీ వ్యాపారుల బారిన పడుతున్న మహిళలను ఆదుకోవడానికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా 32 లక్షల మందికి పైగా మహిళలకు రూ. 24 వేల కోట్ల రుణాలు అందించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం. ఆ దిశగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాం. మహిళల అభివృద్దే తెలంగాణ అభివృద్ధి అనే నమ్మకంతో ప్రభుత్వం ముందుకు



సాగుతోంది" అని మంత్రి తెలిపారు. దేశ జీడీపీలో మహిళల భాగస్వామ్యం ప్రస్తుతం 18 శాతానికే పరిమితమైందనీ, అభివృద్ధి చెందిన దేశాల్లో అది 40 శాతానికి చేరుకుందన్నారు. తెలంగాణ మహిళలు కూడా ఆ స్థాయికి ఎదగాలనీ, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని చెప్పారు.స్త్రీనిధి సంస్థపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉద్యోగుల అనుకూల ప్రభుత్వం తమదనీ, ఇప్పటి వరకు స్త్రీనిధిలో ఒక్కరిని కూడా తొలగించలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండీ శ్రీనాథ్, స్త్రీనిధి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ ఆటలు సాగనివ్వొద్దు

## కాంగ్రెస్ పోవాలి... కేసీఆర్ రావాలి



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** తెలంగాణలో బీజేపీ ఆటలు సాగనివ్వొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. బీహార్, బెంగాల్‌తోపాటు ఇతర రాష్ట్రాల్లో సర్ పేరుతో గెలిచినట్టుగా తెలంగాణలో అధికారంలోకి వస్తామంటే కుదరదని చెప్పారు. బీజేపీ అరాచకాలు నడవకుండా బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా "కాంగ్రెస్ పోవాలి...కేసీఆర్ రావాలి" అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉన్నదని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో జరిగిన సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశానిఇ ముఖ్యఅతిథిగా కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా జరిగే ఈ ప్రత్యేక ఓటర్ల వడపోత కార్యక్రమాన్ని బీజేపీ దేశవ్యాప్తంగా అనేక వివాదాలు సృష్టించిందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న పార్టీల ఓటర్లను, వారి మద్దతుదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, ప్రాంతీయ పార్టీలు ఉన్న రాష్ట్రాల్లో ఈ సర్ ను అడ్డగోలుగా వినియోగించడం వంటి అనేక ఆరోపణలున్నాయని చెప్పారు.రాష్ట్రంలో సర్‌ను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ లేదనీ, కేవలం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చిన గాలి వల్ల కొంత కనిపించిందని అన్నారు. సోషల్ మీడియాలో ఎక్కువ, సొసైటీలో తక్కువ ఉన్న పార్టీ బీజేపీ అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేస్తున్నది కూల్చివేతలేనని అన్నారు. నగరంలో కనీసం తాగునీటి సరఫరా, దోమల నియంత్రణ వంటి అంశాలను కూడా నిర్వహించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. పార్టీ తరపున ఎంపికైన బూత్ లెవెల్ అసిస్టెంట్లు, బీఎల్ఏలు ఒక్కరి ఓటు హక్కు కూడా అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కలిసి తొలగించకుండా కాపాడాలని సూచించారు. దీనికోసం సర్ ప్రక్రియ పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అవసరమైతే దీనికోసం మరోసారి బీఎల్ఏలకు పార్టీ తరపున శిక్షణా సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అసమర్థ పాలనకు నిదర్శనం

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుందనీ, నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్'లో పెట్టిన పోస్టు యథాతథంగా... "మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆత్మ నిర్భర్ భారత్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప, ఫలితాలు తెచ్చిన పాలసీ కాదని తేలిపోయింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించింది. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది.



గత పదేండ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరింది. ఈ పరిస్థితుల్లో ఇరాన్ -- ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుంది? ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం "పెట్రో లియం ఉత్పత్తుల ధరలు పెంచం" అని పదే పదే ప్రకటించింది. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే లీటర్‌పై రూ. 3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోడీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇది విశ్వాస ఘాతుకం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను". అని పేర్కొన్నారు.

# నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియాఅవార్డుల ప్రధానం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఉర్దూ భాష, సాహిత్యం, జర్నలిజం అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రముఖ ఉర్దూ జర్నలిస్టు స్వర్గీయ నసీమ్ ఆరిఫీ సేవలను స్మరించుకుంటూ నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియా అవార్డుల ప్రధానం-2025 అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి, దౌత్యవేత్త డాక్టర్ ఆసఫ్ సయిద్ హాజరై మాట్లాడుతూ ఉర్దూ మీడియా సమాజంలో నసీమ్ ఆరిఫీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన గుర్తు చేశారు. యువ జర్నలిస్టులు నిబద్ధతతో, సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నసీమ్ ఆరిఫీ పై అకాడమీ ముద్రించిన చిరు పుస్తకాన్ని మోనొగ్రాఫ్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో శనివారం "నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్--2025" సెటీ ఫౌండేషన్ , తెలంగాణ మీడియా అకాడమీ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుతం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుల జీవిత చరిత్రలు, అనుభవాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు 12 మోనోగ్రాఫ్‌లను విడుదల చేసినట్టు తెలిపారు.నేటి వేగవంతమైన జీవనశైలిలో పుస్తకాలు చదివేందుకు సమయం దొరకని పరిస్థితుల్లో, ఈ మోనోగ్రాఫ్‌లు జర్నలిజం రంగంలో ప్రముఖుల గురించి తెలుసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. అవార్డుల ప్రాముఖ్యతపై మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగం డీన్, హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎహ్తేశామ్ అహ్మద్ ఖాన్ సైతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్ పాల్గొన్నారు.

# చర్లపల్లి జైలుకు బండి భగీరథ్

**పోక్సో కేసులో 14 రోజుల పాటు రిమాండ్**
**మేడ్చల్ జిల్లా 9వ అదనపు మేజిస్ట్రేటు తీర్పు**
**పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సరెండర్**

(మిగతా 2లో..)



# భూముల ధరలు పెంచుతాం

(మొదటిపేజీ తరువాయి)
రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని అన్నారు. ఈ సారి ప్రత్యేకంగా కలెక్టర్లు లేదా అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలను సమావేశపరిచి రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులపై చర్చించి రోవర్ల సాయంతో సరిహద్దుల గుర్తింపుపై ఒక అవగాహన కల్పించామని మంత్రి పొంగులేటి చెప్పారు. సరిహద్దులను కచ్చితంగా ఖరారు చేసేలా ఆదేశించామన్నారు. 1/70 సమస్యపై కూడా చర్చించామని అన్నారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల నుంచి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య భూ సరిహద్దు వివాదాలు ఉన్నాయనీ, వాటి పరిష్కారానికి ఉమ్మడి సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపబోతామన్నారు.రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సమగ్ర సర్వే కార్యక్రమం చేపడతామని అన్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో సర్వర్ల డౌన్ అంశంపై దృష్టి సారించి కొత్త సాఫ్ట్ వేర్ ఏర్పాటుకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. మారు రూ.14.08 కోట్లతో టెండర్ ఖరారు అయిందన్నారు. మరో 3-4 నెలల్లో ఈ సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉండిపోయిన డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి పాతరేట్లతో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను కోరామన్నారు. అత్యధిక శాతం ఈ పనుల పూర్తికి ముందుకు రానందున లబ్ధిదారులను ఎంపిక చేసి వారికే మిగిలిన మొత్తాన్ని ఇస్తూ వారిచేతనే పూర్తిచేయించేలా నిర్ణయించామని అన్నారు. ఈనెలాఖరులోగా ఇటువంటి ఇండ్లను గుర్తించేలా కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు.పలు ప్రాంతాల్లో పదికిపైగా ఇండ్లు కలిగిన టవర్లను గుర్తించి వాటికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ, వాటి దిగువ కమర్షియల్ షాపులను లీజుకు బదులు పూర్తిగా బహిరంగ వేలంలో విక్రయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రాతినిధ్యం కలిగిన పాలక వర్గాల అకౌంట్‌లో వేయాలని నిర్ణయించామని మంత్రి పొంగులేటి చెప్పారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారు 38 వేల డబుల్ బెడ్రూం ఇండ్లకు లబ్ధిదారులను ఖరారు చేసిందన్నారు. తాము సర్వే నిర్వహిస్తే వారిలో సుమారు 16వేల మంది ఆ ఇండ్లలోకి వెళ్లలేదని చెప్పారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉంటూ రోజూ సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేని పేదలకు వారు ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఇండ్లను కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అర్హులను ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. జీహెచ్ ఎంసీ పరిధిలో మూడు కార్పొరేషన్లలో పేదలకు ఇండ్ల సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఒకే స్థలంలో అన్నదమ్ములు ఇందిరమ్మ ఇండ్లను వన్ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. సుమారు 40-50 ఏళ్ల క్రితం కట్టిన వాంబే,ఎన్ ఆర్ జే ఎ ఎం ఎస్ తదితర కాలనీల్లో ఇండ్లు కూలిపోయే స్థితికి చేరుకుంటున్నాయనీ, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు పరిశీలిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులు స్థానికంగా ఇసుకను ఉచితంగా పొందేలా, ఎర్త్ ఫిల్లింగ్‌కు కూడా మట్టిని పొందేలా అవకాశం ఇవ్వాలని, ఎటువంటి అభ్యంతరాలు తెలుపకూడదని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో ప్రయివేటు భూములను సేకరించి ఇండ్ల నిర్మాణానికి లేఅవుట్‌లు వేశారని అన్నారు. వాటిలో కొన్ని ఖాళీగా ఉన్నాయనీ, మరికొన్ని చోట్ల కబ్జాకు గురయ్యాయని వివరించారు. ధరణి కారణంగా గతంలో భూమి అమ్మిన వ్యక్తి పేరిటే మళ్లీ భూమి ఉన్నట్టు రావడంతో సమస్యలు మొదలయ్యాయని అన్నారు.ఇటువంటి అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. కబ్జాదారులను, ప్రభుత్వ భూమిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైన చోట ప్రభుత్వ భూములకు ప్రహారీతో రక్షణ కల్పిస్తామన్నారు. పాలేరు నియోజకవర్గాన్ని 20 వేల ఓటర్ల చొప్పున 14 క్లస్టర్‌లుగా విభజించి ఇప్పటి వరకు 13 క్లస్టర్లలో ప్రజా దర్బార్ నిర్వహించామని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా 52 శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసమే ఉన్నాయని వివరించారు. తర్వాత స్థానంలో ధరణి వల్ల ఏర్పడిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, గృహలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులలో కుటుంబీకుల పేర్ల చేర్పు వంటివి ప్రాధాన్యతా క్రమంలో ఉన్నాయని అన్నారు. ఆసరా పెన్షన్ల విషయంలో ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# చర్లపల్లి జైలుకు బండి భగీరథ్

**వాస్తవ తెలంగాణ** మైనర్‌పై లైంగికదాడి జరిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో బండి సాయి భగీరథ్‌కు 14 రోజుల పాటు రిమాండ్‌ను విధిస్తూ మేడ్చల్ జిల్లా 9వ అదనపు మేజిస్ట్రేటు శనివారం అర్ధరాత్రి ఆదేశాలు జారీ చేశారు. 5 నిమిషాలు మాత్రమే మేజిస్ట్రేటు ఇటు పోలీసులు, అటు బండి భగీరథ్ తరఫు న్యాయవాదుల నుంచి వాదనలు విన్న మేజిస్ట్రేటు పై ఆదేశాలు జారీ చేశారు. దీంతో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం హుటాహుటిన రాత్రి 12 గంటల 5 నిమిషాలకు భగీరథ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకముందు రాత్రి 9 గంటల నుంచి 11.30 గంటల వరకు పేట్‌బషీర్‌బాద్ పోలీసు స్టేషన్‌లో సిట్ పర్యవేక్షణాధికారి డీసీపీ రితురాజ్ నేతృత్వంలో సాయిభగీరథ్‌ను విచారిం చారు. రెండున్నర గంటల పాటు సాగిన ఈ విచారణలో బాధితురాలు ఇచ్చిన మూడు వాంగ్మూలాల ఆధారంగా భగీరథ్‌ను అధికారులు ప్రశ్నించారు. అంతేగాక విచారణకు హాజరుకావడానికి వారం పాటు ఎందుకు సమయం తీసుకు న్నారు మొదలుకొని బాధితురాలు ఇచ్చిన ఆధారాల ఆధారంగా భగీరథ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే తాను నిరపరాధిని అని పేర్కొంటు తాను తీసుకొచ్చిన కొన్ని ఆధారాలను సిట్ అధికారులకు భగీరథ్ సమర్పిం చారని తెలిసింది. ముఖ్యంగా బాధితురాలు మైనర్ కాదనీ, ఆమె మేజరేనంటూ కొన్ని ఆధారాలను చూపడంతో పాటు తనపై ఆమె, ఆమె కుటుంబసభ్యులు హనీట్రాప్‌నకు పాల్పడ్డారనీ, అడిగి నంత డబ్బులు ఇవ్వకపో వటంతోనే తనపై దురుద్దేశపూర్వకంగా కేసు పెట్టారని నిందితుడు ఆరోపిం చినట్టు తెలిసింది. మొత్తమ్మీద సుదీర్ఘ విచారణానంతరం రిమాండ్ రిపోర్ట్‌ను తయారు చేసిన సిట్ అధికారులు 11.30 గంటల ప్రాంతంలో మేడ్చల్‌లోని పబ్లిక్ హెల్త్ సెంటర్‌కు వైద్యపరీక్షల నిమిత్తం భగీరథ్‌ను తరలించారు.కట్టుదిట్టమైన భద్రత నడుమ మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి నేతృత్వంలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐదు నిమిషాల పాటు పరీక్షలు జరిపిన వైద్యులు తను ఆరోగ్యంగా ఉన్నాడని తేల్చారు. దాంతో 12 గంటల ప్రాంతంలో భగీరథ్‌ను పక్కనే ఉన్న మేజిస్ట్రేట్ నివాసానికి సిట్ అధికారులు తరలించారు.ఎట్టకేలకు చిక్కిన బండి భగీరథ్ దేశంలోనే సంచలనం సృష్టించిన బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు శనివారం కీలక మలుపుతిరిగింది. మైనర్ పై లైంగికదాడి కేసులో నిందితుడైన బండి సాయి భగీరథ్‌ను రాత్రి 8.15 గంటల ప్రాంతంలో తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేశామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ప్రకటించారు. అదే సమయంలో కుటుంబసభ్యుల ,ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో సాయి భగీరథ్‌ను పోలీసులకు అప్పగిం చామని తండ్రి బండి సంజయ్ ప్రకటించారు. ఉదయం నుంచి బండి సాయి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి జరిగిన పరిణామాలను పరిశీలిస్తే..అనేక మలుపులు తిరిగాయి. ఉదయం నుంచి ఈ కేసుకు సంబంధించిన సిట్ అధికారులు డీసీపీ రీతురాజ్ నేతృత్వంలో నిందితుడి కోసం బండి సంజయ్ నివాసంలోనూ అటు కరీంనగర్‌లోని నివాసాలతో పాటు అతని బంధువులు, స్నేహితుల ఇండ్లలోనూ గాలింపు చర్యలు చేపట్టారు. మరో వైపు బండి సాయి భగీరథ్ దేశం దాటివెళ్లిపోకుండా ముందు జాగ్రత చర్యగా లుక్ అవుట్ నోటీసులు కూడా అన్ని ఎయిర్‌పోర్టులకు సిట్ అధికారులు జారీ చేశారు.ఈ నేపథ్యంలోనే బండి భగీరథ్ కూడా పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోనున్నారనే ప్రచారం కూడా సాగింది. ఒక పక్క గాలింపులు మరో పక్క లొంగిపోతాడనే ఊహాగానాల మధ్య నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ వద్ద వెళ్తుండగా బండి భగీరథ్‌ను పోలీసులు రాత్రి 8 గంటలకు అదుపులోకి తీసుకున్నారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ మీడియాకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంలోనే భగీరథ్ తండ్రి బండి సంజయ్ సైతం ఒక ప్రకటన చేశారు. తన కుమారుడిని బంధువుల సాయంతో పోలీసులకు అప్పగిం చామని తెలిపారు. ఇన్ని రోజులు అతడ్ని అప్పగించకపోవడానికి కారణం.. అతడికి కోర్టు నుంచి బెయిల్ లభిస్తుందని ఆశించామని అన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించి ఆ దిశగా ప్రయత్నాలు చేసిన కారణంగా ఈ జాప్యం జరిగిందని, 'చివరికి చట్టం ఎవరికైనా చట్టమేనని' అందుకే తన కుమారుడిని పోలీసులకు అప్పగించామని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే..శనివారం రాత్రి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు నిందితుడు భగీరథ్‌ను సిట్ అధికారులు తరలించారు.

అక్కడే అతడిని విచారించాక కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తర్వాత మెజిస్ట్రేట్ నివాసంలో భగీరథ్‌ను సిట్ అధికారులు హాజరుపర్చనున్నారు. ఇదిలా ఉంటే శనివారం మూడో సారి కూడా బాధితురాలైన మైనర్ బాలికను మేడ్చల్ మెజిస్ట్రేట్ ముందు సిట్ పోలీసు అధికారులు హాజరుపరిచి ఆమె చేత వాగ్మూలం ఇప్పించారు. అంతకు ముందు ఈ నెల 8వ తేదిన పిర్యాదు చేసినప్పుడు మొదటి సారిగా పేట్‌బషీర్‌బాగ్ పోలీసులు ఆమె నుంచి వాగ్మూలం తీసుకున్నారు. తర్వాత రెండోసారి భరోసా సెంటర్‌లో కూడా అధికారులు బాధితురాలి వాగ్మూలం తీసుకున్నారు.

# నాగారం డివిజన్ లో హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక..

## పాల్గొన్నా మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ 5 సత్యనారాయణ కాలనీలో హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక ను సత్యనారాయణ కాలనీ లో నాగారం డివిజన్ మాజీ వర్డ్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ మరియు సత్యనారాయణ కాలనీ అద్యక్షులు గుండా రంగా రెడ్డి, కాలనీ కమిటీ, నాయకుల అద్వర్యం ఆవిష్కరించడం జరిగింది.



# చర్లపల్లి మోడీ బంగ్లాస్ నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక

**-కమిటీని సన్మానించినా బొంతు శ్రీదేవి యాదవ్**

**- అధ్యక్షులుగా చిన్నం గోపి, జిఎస్, హరి కృష్ణ..**



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి మోడీ బంగ్లాస్ లో చెన్నం గోపి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులు ను ఆదివారం బొంతు రామ్మోహన్ ని,బొంతు శ్రీదేవి యాదవ్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నూతనంగా ఎన్నికైన సభ్యులను బొంతు దంపతులు సన్మానించి కి అన్ని విధాలుగా తమ సహకారాలు ఉంటాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చెన్నం గోపి,సెక్రటరీ హరి కృష్ణ,ప్రభు గౌడ్ ట్రెజరర్ శ్రీనివాస్,ప్రసాద్, సునీల్ కుమార్,రమేష్ చండ,రమణ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థుల భవిష్యత్ నాశనం తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా నీట్ పరీక్ష రద్దు పై యువజన సంఘాల ఆగ్రహం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ యూజీ 2౦26 పరీక్ష ప్రశ్న పత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చెయ్యడం లక్షలాదిమంది విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాట మాడటమేనని తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు అన్నారు ఈ పరీక్ష వ్యవస్థలో వరుసగా జరుగుతున్న లోపాలు పేపర్ లీ కుల వల్ల విద్యార్థులను నమ్మకం దెబ్బతింటుంది ప్రభుత్వ అసమర్థతతోలీకుల పేరుతో పరీక్షను రద్దు చేయడం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మోయలేని ఆర్థిక భారం విద్యార్థులు తీరనినష్ట అన్నారు ఈ పరీక్ష దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు వారంతా నెలల తరబడి కష్టపడి సిద్ధమైన తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు నీట్ పరీక్ష నిర్వహణంలో జరిగిన నిర్లక్ష్యాన్ని బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక ముందు ఇటువంటి పునరావృతం కాకుండా పారాదర్శకమై పరీక్ష విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు

# విద్య వ్యక్తిత్వ వికాసములో ప్రధాన పాత్ర వహిస్తుంది తారా ప్రభుత్వ కళాశాల










**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డిలో జిల్లతారా ప్రభుత్వం కళాశాల రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. తార కళాశాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏడు రోజులపాటు యోగా కార్యక్రమాలు, పేరెంట్ టీచర్ మీటింగ్, వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ పై వర్క్ షాపు వంటి కార్యక్రమాలను ఏడు రోజులపాటు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఈనాటి ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. కృష్ణకుమార్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంలో విద్య మాత్రమే ప్రధానమైన పాత్రను వహించదని, వ్యక్తి విద్యతో పాటు సమాజముపై పూర్తి అవగాహనను కలిగి ఉన్నప్పుడే ఉన్నత పౌరుడిగా రాణించగలుగుతాడని తెలిపినాడు.

వ్యక్తి తాను నిర్ణయించుకున్న లక్ష్యము కఠినంగా ఉండరాదని,

లక్ష్యసాధన సరళంగా ఉండి వ్యక్తి సాధించడానికి అనుకూలంగా ఉండాలని, వ్యక్తి ఉన్నతమైన లక్ష్యాలను నిర్ణయించుకుని నిరంతరము కృషి చేస్తే సమాజంలో ఉన్నత పౌరుడిగా రాణించగలుగుతారని తెలిపినారు. వ్యక్తి తనకు సమాజం ఏమి ఇస్తుందనే దానికంటే తాను సమాజానికి ఏమిస్తున్నాడనేది ప్రధానమని తెలిపినాడు .వ్యక్తి వ్యక్తిత్వ వికాసంలో విద్యా దానితో పాటు వ్యక్తి ఔన్నత్యము ,వ్యక్తి పాటించే మానవతా విలువలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలు వంటివన్నీ కూడా ప్రధానమైన పాత్రను నిర్వహిస్తాయని తెలిపినారు. విద్యార్థులుగా మీరు విద్యతో పాటు అదనంగా ఏదైనా నైపుణ్యము కలిగి ఉన్నప్పుడే సమాజంలో స్థిరపడగలుగుతారని తెలిపినారు. వ్యక్తి తల్లి, తండ్రి, గురువులను గౌరవించినప్పుడే అతని విలువ సమాజంలో పెరుగుతుందని వీరి తరువాత నే భగవంతుడని వీరు భగవత్ స్వరూపులని తెలిపినారు. అనంతరం తారా కళాశాల నుండి ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న 11 మంది ఎన్సీసీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులను,

జాతీయ సమైక్యత శిబిరాలలో, అంతర్రాష్ట్ర యూత్ ఎక్స్చేంజ్ శిబిరాలలో ఫ్రీ రిపబ్లిక్ పరేడ్ శిబిరంలో జాతీయ సాహస శిబిరాలలోఅదేవిధంగా జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని కళాశాలకు గుర్తింపు తీసుకుని వచ్చిన విద్యార్థులను సర్టిఫికెట్స్ మరియు మెడల్స్ తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఐ క్యు ఏసి కన్వీనర్ డాక్టర్ వాణి, ప్రజా పాలన ప్రగతి పాలన కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సుచిత్ర సింగ్ ,డాక్టర్ సరోజినీ చక్రవర్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ జోష్ణ, డాక్టర్ వాణి, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధిపతి డాక్టర్ అశ్విని, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం










**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 17** చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి ఎస్సీ కాలనీ లో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కన్నుల పండుగ గా జరిగాయి ఆలయంలో అమ్మవారి ప్రత్యేక అలంకరణలో పూజించారు ఈ వేడుకల్లో గ్రామస్తులు గ్రామ ఆడపడుచులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసి డప్పు చప్పులతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు కార్యక్రమంలో బేగరి అనిల్ వార్డ్ సభ్యుడు బాలరాజ్ మాజీ ఉ పసర్పంచ్ చంద్రకళ చంద్రయ్య సంగారెడ్డి కౌన్సిలర్ బి శ్రీకాంత్ రామకృష్ణయ్య రమేష్ రా కేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ సమావేశానికి హాజరైన కౌకుట్ల జీవన్ రెడ్డి..

### ప్రతి కాలనీ అభివృద్ధి కి కౌకుట్ల జీవన్ రెడ్డి కృషి..



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగరం ఓ రాంపల్లి ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎం ఎం సి సమావేశం రాంపల్లి, తారక ఎన్క్లేవ్ కాలనీలోని గణేష్ మండపంలో విజయవంతంగా జరిగింది.... హాజరైనవారు: ఆల్ కాలనీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ ... వైస్ ప్రెసిడెంట్ దేవి వర ప్రసాద్ ... జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రాజు... తారక ఎన్క్లేవ్ ప్రెసిడెంట్ ఓ ఆల్ కాలనీస్ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ వాకులభరణం రామకృష్ణ మరియు కాలనీల ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు మరియు సభ్యులు: తారక ఎన్క్లేవ్ శుభకర ఎన్క్లేవ్ నీలగిరి ఎస్టేట్స్ కాకతీయ డైమండ్ కౌంటీ నీలగిరి హోమ్స్.... ప్రత్యేక ఆహ్వానితులు : కౌకుట్ల జీవన్ రెడ్డికి..... చర్చించిన అంశాలు : 1. నీటి కనెక్షన్లు 2. మురుగునీటి పారుదల వ్యవస్థ 3. ప్రధాన రహదారులలో వీధి దీపాలు 4. ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రధాన రహదారి నుండి అనుసంధాన రహదారికి మరమ్మతులు 5. పార్కుల అభివృద్ధి 6. కాలనీ భద్రతా ప్రయోజనాల కోసం ప్రహరీ గోడ 7. అవసరమైన చోట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సామర్థ్యాన్ని పెంచేందుకు సత్వరం స్పందించినా కౌకుట్ల జీవన్ కి కాలనీ ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.మరియు రాబోయే ఒప్పందాలకు ఇలాగే స్పందించి కాలనీల అభివృద్ధి కి సహకరించాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రెడ్డి కి అల్ కాలనీ సమాఖ్య తరుపున అభినందనలుతెలిపారు.

